


మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక
గురువారం 25 - సెప్టెంబర్ - 2025
ఎడిటర్ : కంచర్ల అచ్యుత రావు

# రాయలసీమ



| | |
|---|---|
| కర్నూలు | అనంతపురం |
| చిత్తూరు | కడప |

## పేదరిక నిర్మూలన కోసమే పీ4 : హౌసింగ్ డీఈ

**చాగలమర్రి, ( మనసులో మాట ) , సెప్టెంబర్ 24 :** రాష్ట్రంలో పేదరికం లేకుండా చేసేందుకే పీ-4 సర్వే లక్ష్యంగా ఉందని హౌసింగ్ డీఈ విజయ్‌బాబు, ఎంపీడీవో రాజేంద్రప్రసాద్ అన్నారు. మంగళవారం ఎంపీడీవో కార్యాలయంలో సచివా లయ ఉద్యోగులు, వీఆర్వోలు, కార్యదర్శులు, ఏఎనఎంలకు పీ-4పై నియోజకవర్గ విజన ప్లానింగ్ ఇనచార్జి మహబూ బ్‌బాషా ఆధ్వర్యంలో శిక్షణా కార్యక్రమం నిర్వహిం చారు. వారు మాట్లాడుతూ పేదరికం దూరం చేసేందుకు ప్రభు త్వం ప్రత్యేక ప్రణాళికతో ముందుకెళ్తోందని అన్నారు. కార్య క్రమంలో ఏఎస్ వో దస్తగిరిరెడ్డి, పీ-4 సర్వే శిక్షకులు ప్రదీప్ కుమార్‌రెడ్డి, సుజాత, ప్రసన్న, వర్క్‌ఇనస్పెక్టర్లు ఓబులేసు, సుబ్బరామయ్య పాల్గొన్నారు. దొర్నిపాడు: పేదల బతుకుల్లో వెలుగు నింపేందుకే రాష్ట్ర ప్రభుత్వం పీ-4 కార్యక్రమం చేపట్టిందని ఈవోపీఆర్డీ శివప్రసాద్ అన్నారు. మంగళవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో సచివాలయ ఉద్యోగులకు పీ-4 కార్యక్ర మంపై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ఇప్పటి వరకు 738 బంగారు కుటుంబాలను ఎంపిక చేశామన్నారు. కార్యక్ర మంలో ఏఎస్‌వో రామిరెడ్డి, సచివాలయ కో-ఆర్డినేటర్ శేఖర్ పాల్గొన్నారు. ఉయ్యాలవాడ: మండలంలోని పీ4 కుటుంబాలకు, మార్గదర్శులకు అనుసంధాన కర్తలు సచివాలయ ఉద్యోగు లేనని ఎంపీడీవో ఉమామహేశ్వరరావు అన్నారు. మంగళ వారం స్థానిక మండల పరిషత కార్యాలయంలో ఆయా గ్రామ సచివా లయాల ఉద్యోగులకు శిక్షణా తరగతులు ప్రారంభించారు.

# హిందూపురంలో ఎస్సీడీపీ ఏర్పాటు



- రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి సవిత
- ఎమ్మెల్యే బాలకృష్ణతో కలిసి వీడియో కాన్ఫరెన్స్
- ఎస్సీడీపీతో 292 మంది నేతన్నలకు లబ్ధి
- నేటి ట్రెండ్ కు అనుగుణంగా చేనేత దుస్తుల తయారీ
- నిపుణులు, ఫ్యాషన్ డిజైన్లతో చేనేతలకు శిక్షణ
- పట్టు సాగు పెంచేలా రైతులకు అవగాహన : మంత్రి సవిత

**అమరావతి, ( మనసులో మాట ) , సెప్టెంబర్ 24 :** హిందూపూరంలో చేనేతలకు ఉపాధితో పాటు ఆధునిక దుస్తుల తయారీలో శిక్షణఇచ్చేలా కేంద్ర ప్రభుత్వం స్మాల్ క్లస్టర్ డెవలప్‌మెంట్ ప్రొగ్రామ్(ఎస్సీడీపీ) మంజూరు చేసినట్లు రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. ఈ క్లస్టర్ తో 292 మంది నేతన్నలకు లబ్ధి చేకూరనుందని వెల్లడించారు. అమరావతిలోని రాష్ట్ర సచివాలయం నాలుగో బ్లాక్ లో ఉన్న తన పేషీలో ఎమ్మెల్యే బాలకృష్ణతో కలిసి హిందూపురంలో స్మాల్ క్లస్టర్ డెవలప్‌మెంట్ ప్రొగ్రామ్(ఎస్సీడీపీ) ఏర్పాటుపై రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత బుధవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర చేనేత, జౌళి శాఖ కమిషనర్ రేఖారాణి హిందూపురంలో స్మాల్ క్లస్టర్ డెవలప్‌మెంట్ ప్రొగ్రామ్(ఎస్సీడీపీ) ఏర్పాటుపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ చేశారు. అంతకుముందు హిందూపురంలో ఎస్సీడీపీ ఏర్పాటు, నేతన్నలకు శిక్షణ అందించే విషయమై ఫ్యాషన్ డిజైనర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. అనంతరం మంత్రి సవిత మాట్లాడుతూ, రూ. 1.51 కోట్లతో ఏర్పాటు చేస్తున్న ఎస్సీడీపీకి కేంద్రం రూ. 1.44 కోట్లు, లబ్ధిదారులు రూ. 7.12 లక్షలు వాటాగా ఇవ్వనున్నారన్నారు. జాతీయ చేనేత అభివృద్ధి కార్యక్రమం(ఎన్. హెచ్. డి. పి) కింద కేంద్ర ప్రభుత్వం హిందూపురానికి ఎస్సీడీపీ మంజూరు చేసిందన్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా నేతన్నలకు ఉపాధి లభించడంతో పాటు వారికి నేటితరం అభిరుచులకు అనుగుణంగా దుస్తుల తయారీలో శిక్షణ ఇవ్వనుమన్నారు. ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ స్పందిస్తూ, నూతన చేనేత దుస్తుల తయారీలో నిపుణులు, ఫ్యాషన్ డిజైనర్లతో నేతన్నలకు శిక్షణిచ్చేలా ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. ప్రస్తుత తరం ఆలోచనలు, ఫ్యాషన్ ను దృష్టిలో పెట్టుకుని చేనేత దుస్తుల రూపకల్పనపై నేతన్నలకు శిక్షణ ఇవ్వనున్నట్లు వెల్లడించారు. నేతన్నలకు గౌరవప్రదమైన జీవనం అందించడానికి ఎస్సీడీపీ ఎంతో దోహదపడుతుందన్నారు.

**పట్టు సాగు పెంచేలా చర్యలు**

సిల్క్ శారీలో పట్టు ఎంతో కీలకమని మంత్రి సవిత తెలిపారు. సిల్క్ శారీ తయారీలో అవసరమైన పట్టు రాష్ట్రంలో ఉత్పత్తి కావడం లేదని, దీంతో బెంగుళూరు ఇతర ప్రాంతాల నుంచి కొనుగోలు చేయాల్సి వస్తోందన్నారు. రాష్ట్రంలో పట్టు సాగు పెంచేలా చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. ఇతర ఏ పంటల్లో లేనంత రాబడి పట్టు సాగులో వస్తోందని, దీనిపై రైతుల్లో అవగాహన కల్పించనున్నామని తెలిపారు. పట్టు ఉత్పత్తి పెంచి, తద్వారా సిల్క్ చీరల తయారీలో ఏపీ బ్రాండ్ పెంచేలా నిర్ణయించినట్లు మంత్రి సవిత తెలిపారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, రాష్ట్ర చేనేత, జౌళి శాఖ ముఖ్య కార్యదర్శి ఆర్పీ సిసోడియా, సెరీ కల్చర్ డైరెక్టర్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.






# పోలీసే దొంగ...దొంగలతో కలిసి అరెస్ట్



**కర్నూల్ , ( మనసులో మాట ) , సెప్టెంబర్ 24 :** "పోలీసే దొంగ అయితే ఆ కిక్కే వేరప్పా!" అనిపించే సంఘటన కర్నూలులో వెలుగుచూసింది. దొంగతనాలకు పాల్పడుతున్న ఇద్దరు నిందితులను కర్నూలు పోలీసులు అరెస్టు చేశారు. వారిలో ఒకరు కానిస్టేబుల్ కావడం సంచలనం రేపింది. కర్నూలు 4వ పట్టణ సీఐ విక్రమ్ సింహ తెలిపిన వివరాల ప్రకారం... కర్నూలు ఏపీఎస్పీ 2వ బెటాలియన్‌లో కానిస్టేబుల్‌గా పని చేస్తున్న కృపానందం (42), పాత నేరస్తుడు జగదీశ్ (25)తో చేతులు కలిపారు. గన్నవరం సబ్‌జైలులో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ ఖైదీ జగదీశ్‌తో పరిచయం ఏర్పడటంతో వీరిద్దరూ కర్నూలులో దొంగతనాలకు పక్కా ప్రణాళిక రచించారు. జగదీశ్‌పై ఇప్పటికే 25 కేసులు నమోదయ్యాయి. మరోవైపు కృపానందం గతంలో ఖమ్మం పోలీసులు పట్టుకుని రెండుసార్లు సస్పెండ్ చేసినట్లు వెల్లడైంది. ఈసారి కర్నూలులో ఇద్దరూ కలసి ఇళ్ల తాళాలు పగలగొట్టి బంగారం, నగదు దోచుకున్నారు. దొంగతనం చేసిన ఆభరణాలను కృపానందం కుప్పవరం మార్కెట్‌లో అమ్మి డబ్బు చేసుకున్నారు. తాజాగా కర్నూలులో మరో కేసు నమోదు కావడంతో పోలీసులు గుట్టు రట్టు చేశారు. నిందితులిద్దరిని అరెస్టు చేసి, వారి వద్ద నుంచి 4.2 తులాల బంగారం, ఒక ద్విచక్రవాహనం స్వాధీనం చేసుకున్నారు. అనంతరం రిమాండ్‌కు తరలించారు. "శాంతి భద్రత కాపాడవలసిన ఒక పోలీస్ కానిస్టేబుల్, దొంగతో చేతులు కలిపి దొంగతనాలు చేయడం విచారకరం" అని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.






# వీఐపీలకు విస్తృత బందోబస్తు



**తిరుపతి , ( మనసులో మాట ) , సెప్టెంబర్ 24 :** ఉపరాష్ట్రపతి, సీఎం పర్యటన నేప?థ్యంలో జిల్లా పోలీసు యంత్రాంగం పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసింది. తిరుపతిలో అదనపు ఎస్పీ, ఇద్దరు డీఎస్పీలు, 25 మంది సీఐలు, 50 మంది ఎస్ఐలు, మరో 150 మంది ఏఎసఐలు, హెడ్ కానిస్టేబుళ్ళు, కానిస్టేబుళ్లు, హెూంగార్డులు, బాంబు డిస్పోజల్, డాగ్ స్క్వాడ్‌లు బందోబస్తులో పాల్గొంటారు. రేణిగుంట విమానాశ్రయం నుంచి తిరుమల మార్గంలో గట్టి నిఘా ఏర్పాటు చేశారు. వీఐపీల భద్రతకు ఇద్దరు అదనపు ఎస్పీలు, రిజర్వు బలగాలు, ఐదుగురు డీఎస్పీలు, 10 మంది సీఐలు, 20 మంది ఎస్ఐలు, మరో 300 మంది ఏఎసఐలు, హెడ్ కానిస్టేబుళ్లు, కానిస్టేబుళ్లు, పోలీసులను వినియోగిస్తున్నారు. వీరితో పాటు ఏపీఎస్పీ, రిజర్వు, ఆక్టోపస్, విజిలెన్సు, సిబ్బంది బందోబస్తు విధుల్లో నిమగ్నమయ్యారు. వీఐపీలు వెళ్ళే సమయంలో 45 నిమిషాల ముందు ఘాట్‌రోడ్డులో వాహనాల రాకపోకలను తాత్కాలికంగా నిలిపివేయనున్నారు. సీసీ కెమెరాలు, డ్రోన్ల సహాయంతో కాన్వాయ్ మార్గాన్ని నిరంతరం పర్యవేక్షిస్తున్నారు.

# ఆర్డీటీకి భయం లేదు,సీఎం మాటగా చెబుతున్నాం

**అనంతపురం, ( మనసులో మాట ) , సెప్టెంబర్ 24 :** ఆర్డీటీ సేవలకు ఎటువంటి ఆటంకం ఉండబోదని, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మాటగా తాము చెబుతున్నామని ఉమ్మడి జిల్లాకు చెందిన మంత్రులు, ఎమ్మెల్యేలు మంగళవారం స్పష్టం చేశారు. అసెంబ్లీ సమావేశాల అనంతరం విద్యాశాఖ మంత్రి నారా లోకేశను ఆయన కార్యాలయంలో మంత్రి సవిత, విప్ కాలవ శ్రీనివాసులు, ఎమ్మెల్యేలు పరిటాల సునీత, సురేంద్రబాబు, గుమ్మనూరు జయరాం, దగ్గుబాటి వెంకటేశ్వరప్రసాద్, ఎంఎస్ రాజు, బండారు శ్రావణిశ్రీ, పల్లె సింధూరారెడ్డి కలిశారు. ఆర్డీటీ ఎఫ్‌సీఆర్ఏ రెన్యువల్ అంశంపై మంత్రి నారా లోకేశతో చర్చించారు. ఆర్డీటీకి ఎఫ్‌సీఆర్ఏ పునరుద్ధరణ విషయంలో జిల్లా ప్రజలు ఆందోళన చెందుతున్నారని, చాలామంది రోడ్లెక్కి నిరసనలు తెలుపుతున్నారని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఇందుకు నారా లోకేశ స్పందిస్తూ ఆర్డీటీని కాపాడటానికి అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. దీనిపై కేంద్రంతో నిరంతర సంప్రదింపులు జరుగుతున్నాయన్నారు. కేంద్రమంత్రి రామ్మోహననాయుడు దీనిపై ప్రత్యేక దృష్టి సారించారన్నారు. త్వరలోనే ఈ సమస్య పరిష్కారమవుతుందని హామీ ఇచ్చారు. లోకేశను కలిసిన అనంతరం మంత్రి సవిత, కాలవ శ్రీనివాసులు మీడియాతో మాట్లాడుతూ ఆర్డీటీ సమస్య పరిష్కారానికి సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ హామీ ఇచ్చారన్నారు. ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ జిల్లాకు ఆర్డీటీ అందిస్తున్న సేవలు అమూల్యమైనవన్నారు. అందుకే ఈ విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం సీరియ్‌సగా తీసుకుందన్నారు. ఎమ్మెల్యే దగ్గుబాటి మాట్లాడుతూ ఆర్డీటీ సంస్థని అడ్డుపెట్టుకొని వైసీపీ రాజకీయాలు చేస్తోందని మండిపడ్డారు. ఎమ్మెల్యే పల్లె సింధూరారెడ్డి మాట్లాడుతూ సేవ్ అనంతపురం, సేవ్ ఆర్డీటీ నినాదంతో జిల్లా ఎమ్మెల్యేలంతా ఏకతాటిపై ఉన్నామన్నారు. ఎఫ్‌సీఆర్ఏ రెన్యువల్ చేయించే బాధ్యత తమపై ఉందన్నారు. ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ మాట్లాడుతూ దశాబ్దాలుగా విద్య, వైద్యాన్ని పేదలకు అందిస్తున్న ఆర్టీటీని ప్రజాప్రతినిధులమంతా ఐక్యమత్యంతో కాపాడుకుంటామన్నారు. వైసీపీ నేతలు రాజకీయ ఉనికి కోసమే ఆర్డీటీ అంశాన్ని వాడుకుంటున్నారని విమర్శించారు. మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మాట్లాడుతూ గత 56 సంవత్సరాలుగా ఆర్డీటీ అనేక సేవ కార్యక్రమాలు చేస్తోందన్నారు. పేదలకు గృహ నిర్మాణం, విద్య, వైద్యం ఉచితంగా అందిస్తోందన్నారు. రైతులకు పండ్ల మొక్కలు అందజేస్తూ హార్టికల్చర్ అభివృద్ధికి పాటుపడుతోందని వెల్లడించారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 4వేల గ్రామాల్లో ఎంతో మందికి ఆర్డీటీ సేవలు అందిస్తోందన్నారు. అలాగే 30 సంవత్సరాల పోరాటం అనంతరం చంద్రబాబు చేతుల మీదుగా ఎస్సీ వర్గీకరణ జరగడం సంతోషంగా ఉందన్నారు. ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు, మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేశలు ఇప్పటికే కేంద్రంతో సంప్రదింపులు జరుపుతున్నారని ప్రజలెవరూ ఆందోళన చెందవద్దని విజ్ఞప్తి చేశారు.

**శాపంగా వైసీపీ కక్షపూరిత చర్యలు**

వైసీపీ పాలనలో అనుసరించిన కక్షపూరిత చర్యలతో నేటికీ అర్హులైన ప్రజలకు ప్రభుత్వ పథకాలు అందడం లేదని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆవేదన వ్యక్తం చేశారు. తప్పులను సరిచేసి, అర్హులందరికి పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలని ఆమె ప్రభుత్వాన్ని కోరారు. అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా మంగళవారం ఆమె జీరో అవర్‌లో మాట్లాడారు. కొత్తగా ఇస్తున్న స్మార్ట్ రేషన కార్డుల పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. అయితే వైసీపీ ప్రభుత్వంలో కక్షపూరితంగా టీడీపీ సానుభూతిపరుల రేషనకార్డులు, పెన్షన్లు తొలగించారన్నారు. ప్రభుత్వ పథకాలన్నింటికి రేషనకార్డులు ప్రామాణికం కావడం వల్ల చాలా మందికి లబ్ధి చేకూరలేదన్నారు. హౌస్ హోల్డ్ మ్యాపింగ్ విషయంలో గత వైసీపీ ప్రభుత్వం చేసిన తప్పులు, గ్రామ వలంటీర్లు చేసిన పొరపాట్ల వల్ల అనేక సమస్యలు వచ్చాయన్నారు. కుటుంబ సభ్యుల వివరాలు సరిగ్గా నమోదు కాకపోవడం, ప్రభుత్వ ఉద్యోగం పొందిన వారు తల్లిదండ్రులతో కాకుండా వేరుగా ఉన్నా అవి నమోదు చేయకపోవడం, విద్యుత బిల్లులు ఎక్కువగా చూపి వాటిని సరిచేయకపోవడం వంటివి జరిగాయన్నారు. వాటన్నింటిని తక్షణమే సరి చేయాలని కోరారు.

**వైద్య విద్య పాపం వైసీపీదే: కాలవ**

అనంతపురం పేద విద్యార్థులకు ఉచితంగా అందాల్సిన వైద్యవిద్యను ఖరీదైనదిగా మార్చిన పాపం గత వైసీపీ ప్రభుత్వానిదేనని ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు మండిపడ్డారు. అసెంబ్లీలో మంగళవారం ఆయన వైద్యరంగంపై మాట్లాడారు. పేదలకు అందాల్సిన సీట్లను ఎన్నారై, ఇతర కోటా పేరుతో రూ.20 లక్షలు, రూ.12 లక్షలకు పెంచినది నిజం కాదా అని ఆయన ప్రశ్నించారు. గత ప్రభుత్వంలో 17 మెడికల్ కాలేజీలు ప్రారంభించినట్లు గొప్పలు చెబుతున్నారని, అయితే నేటికీ పునాది, మొండి గోడలకే పరిమితమైన వాటిని చూసి వైసీపీ నాయకులు సిగ్గుపడాలన్నారు. వివిధ ప్రాంతాల్లో నిర్మాణంలో ఉన్న వైద్య కళాశాలల ఫొటోలు అసెంబ్లీలో చూపుతూ వైసీపీ తీరును ఎండగట్టారు. ఐదేళ్లలో రాష్ట్రాన్ని అప్పులపాలు చేసి, అన్ని రంగాల్లో విధ్వంసం సృష్టించారంటూ ఫైర్ అయ్యారు. ఉమ్మడి ఏపీలో సీఎం చంద్రబాబు 17 మెడికల్ కాలేజీలు ప్రారంభిస్తే... అందులో ఆరు ప్రభుత్వ రంగంలోనే ఉన్నాయన్నారు. అత్యంత వెనుకబడిన అనంతపురంలో సైతం 2000 సంవత్సరంలో వైద్యకళాశాలను ప్రారంభించిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు. కానీ వైసీపీ ప్రభుత్వం ఏ ఒక్కటీ ప్రారంభించలేదని మండిపడ్డారు. అలాగే రాయదుర్గం ప్రభుత్వ ఆస్పత్రిలో 22మంది వైద్యులు ఉండాల్సి ఉండగా కేవలం ఆరుగురే ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత టీడీపీ ప్రభుత్వంలో వంద పడకల ఆసుపత్రిగా దీనిని మార్చారని తెలిపారు. అందుకు అనుగుణంగా అదనపు భవనాల నిర్మాణానికి నిధులు కేటాయించారన్నారు. అనంతరం వచ్చిన వైసీపీ ప్రభుత్వం దీన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని ఆరోపించారు. పెరుగుతున్న రోగుల సంఖ్యకు అనుగుణంగా అసంపూర్తిగా ఉన్న భవనాలు పూర్తి చేసి, వైద్యులను నియమించాలని కోరారు.

**బాబా జయంతికి ప్రత్యేక నిధులు ఇవ్వండి**



పుట్టపర్తి రూరల్: ప్రపంచ ఆధ్యాత్మిక కేంద్రం పుట్టపర్తి సత్యసాయిబాబా శతజయంతి ఉత్సవాలకు ప్రభుత్వం ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే పల్లె సింధూరారెడ్డి ప్రభుత్వాన్ని మంగళవారం కోరారు. శాసనసభ ప్రశో.త్తరాల సమయంలో ఆమె మాట్లాడుతూ కోట్లాది మంది ఆరాధించే సత్యసాయిబాబా శతజయంతి ఉత్సవాలు నవంబరులో ప్రారంభమవుతాయని, అందుకు సంబంధించి ఏర్పాట్లు చేయడానికి ప్రభుత్వం ప్రత్యేక నిధులు మంజూరుచేయాలని విన్నవించారు.ఆర్డీటీ సేవలకు ఎటువంటి ఆటంకం ఉండబోదని, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మాటగా తాము చెబుతున్నామని ఉమ్మడి జిల్లాకు చెందిన మంత్రులు, ఎమ్మెల్యేలు మంగళవారం స్పష్టం చేశారు. అసెంబ్లీ సమావేశాల అనంతరం విద్యాశాఖ మంత్రి నారా లోకేశను ఆయన కార్యాలయంలో మంత్రి సవిత, విప్ కాలవ శ్రీనివాసులు, ఎమ్మెల్యేలు పరిటాల సునీత, సురేంద్రబాబు, గుమ్మనూరు జయరాం, దగ్గుబాటి వెంకటేశ్వరప్రసాద్, ఎంఎస్ రాజు, బండారు శ్రావణిశ్రీ, పల్లె సింధూరారెడ్డి కలిశారు. ఆర్డీటీ ఎఫ్‌సీఆర్ఏ రెన్యువల్ అంశంపై మంత్రి నారా లోకేశతో చర్చించారు. ఆర్డీటీకి ఎఫ్‌సీఆర్ఏ పునరుద్ధరణ విషయంలో జిల్లా ప్రజలు ఆందోళన చెందుతున్నారని, చాలామంది రోడ్లెక్కి నిరసనలు తెలుపుతున్నారని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఇందుకు నారా లోకేశ స్పందిస్తూ ఆర్డీటీని కాపాడటానికి అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. దీనిపై కేంద్రంతో నిరంతర సంప్రదింపులు జరుగుతున్నాయన్నారు. కేంద్రమంత్రి రామ్మోహననాయుడు దీనిపై ప్రత్యేక దృష్టి సారించారన్నారు. త్వరలోనే ఈ సమస్య పరిష్కారమవుతుందని హామీ ఇచ్చారు. లోకేశను కలిసిన అనంతరం మంత్రి సవిత, కాలవ శ్రీనివాసులు మీడియాతో మాట్లాడుతూ ఆర్డీటీ సమస్య పరిష్కారానికి సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ హామీ ఇచ్చారన్నారు.అనంతపురం పేద విద్యార్థులకు ఉచితంగా అందాల్సిన వైద్యవిద్యను ఖరీదైనదిగా మార్చిన పాపం గత వైసీపీ ప్రభుత్వానిదేనని ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు మండిపడ్డారు. అసెంబ్లీలో మంగళవారం ఆయన వైద్యరంగంపై మాట్లాడారు. పేదలకు అందాల్సిన సీట్లను ఎన్నారై, ఇతర కోటా పేరుతో రూ.20 లక్షలు, రూ.12 లక్షలకు పెంచినది నిజం కాదా అని ఆయన ప్రశ్నించారు. ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ జిల్లాకు ఆర్డీటీ అందిస్తున్న సేవలు అమూల్యమైనవన్నారు. అందుకే ఈ విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం సీరియ్‌సగా తీసుకుందన్నారు. సత్యసాయిబాబా శత జయంతి ఉత్సవాలను రాష్ట్రపండుగగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక జీఓ జాఈ చేసినందుకు ముఖ్యమంత్రికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. జయంతి ఉత్సవాలకు దేశప్రధాని నరేంద్రమోదీతో పాటు దేశవిదేశాల నుంచి ప్రముఖులు రానున్నట్లు వెల్లడించారు. విద్యుత, తాగునీరు, డ్రైనేజీ, పట్టణ సుందరీకరణ కోసం ఇప్పటికే ప్రభుత్వానికి రూ.105 కోట్లతో డీపీఆర్ పంపినట్లు పేర్కొన్నారు.

# సాయిబాబా శతజయంతి ఉత్సవాలకు నిధులు కేటాయించండి

**- అసెంబ్లీలో పుట్టపర్తి ఎమ్మెల్యే సింధూరా రెడ్డి**



**పుట్టపరి, ( మనసులో మాట ) , సెప్టెంబర్ 24 :** శ్రీసత్యసాయి బాబా శతజయంతి ఉత్సవాల ఏర్పాట్ల పరిశీలనకు మంత్రుల కమిటీని ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి కోరారు. శాసనసభలో జీరోఅవర్లో ఆమె మాట్లాడుతూ.. "నవంబరు 23న బాబా శతజయంతి ఉత్సవాలు జరగనున్నాయని వీటిని రాష్ట్ర ఉత్సవాలుగా ప్రకటించినందుకు సీఎం చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపారు. ఉత్సవాలకు చాలా మంది ప్రముఖులు రానున్నారని అందుకు తగ్గట్టు ఏర్పాట్లు చేసేందుకు మంత్రుల కమిటీని ఏర్పాటు చేయాలని కోరారు. ఉత్సవాల్లో బాగంగా పుట్టపర్తిలో రోడ్లు, విద్యుత్తు సౌకర్యం, చిత్రావతి నది సుందరీకరణకు రూ.105 కోట్లతో డీపీఆర్ పంపించామని దానిని ఆమోదించి అవసరమైన నిధులు కేటాయించాలి" అని కోరారు.

# చిత్తూరులో యూనివర్శిటీ ఏర్పాటు చేయండి

**అసెంబ్లీలో ఎమ్మెల్యే జగన్ మోహన్**



**చిత్తూరు, ( మనసులో మాట ) , సెప్టెంబర్ 24 :** చిత్తూరు జిల్లాలో యూనివర్శిటీ ఏర్పాటు చేయాలని చిత్తూరు ఎమ్మెల్యే జగన్మోహన్ విజ్ఒప్తిచేసారు. జిల్లా విభజనతో యూనివర్సిటీలు అన్ని తిరుపతి జిల్లాలోకి వెళ్లిపోయాయని తెలిపారు. బుదవారం అసెంబ్లీలో ఆయన మాట్లాడుతూ.. 'చిత్తూరులో యూనివర్సిటీ ఏర్పాటు చేస్తామని ఎన్నికల్లో చంద్రబాబు హామీ ఇచ్చారు. దానిమేరకు పీవీకేఎన్ కాలేజీకి 100 ఎకరాలు సిద్దంగా ఉందని ఆస్థలంలో యూనివర్శిటీ ఏర్పాటు చేయాలని కోరారు. ఇక్కడ యూనివర్సిటీ పెడితే విద్యార్థులకు బాగుంటుంది' ఎంతోమేలుగా ఉంటుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఆయనప్రశ్నకు సమాదానంగా యూనివర్సిటీని ఏర్పాటు చేసే దిశగా కృషిచేస్తామని విద్యా శాఖ మంత్రి లోకేశ్ సమాధానమిచ్చారు.

# ఎల్లమ్మదేవికి 75కేజీల గజవాహనం బహూకరణ



**చంద్రగిరి , ( మనసులో మాట ) , సెప్టెంబర్ 24 :** తిరుపతి జిల్లా చంద్రగిరిలో కొలువైన శ్రీమూలస్థాన ఎల్లమ్మ దేవి ఆలయంలో నవరాత్రి మహోత్సవాలు ప్రారంభం అయ్యాయి. ఈసంధర్భంగా రాజగోపాల్ శెట్టి , కుప్పమ్మ దంపతుల జ్ఞాపకార్థం వారి కుమారులు రూ.1.10 కోట్లు విలువైన 75 కిలోల వెండి గజవాహనాన్ని వితరణగా అందజేశారు. ఈసంధర్బంగా వారు అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసారు. అనంతరం ఆలయ పూజారులు వారికి తీర్థప్రసాదాలు అందచేసారు. అతి పెద్ద గజవాహనాన్ని ఎమ్మెల్యే పులివర్తి నాని చేతుల మీదుగా అలయానికి అందజేశారు.అనంతరం ఎమ్మెల్యే దంపతులు అమ్మవారికి పట్టువస్త్రాల సమర్పించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. దంపతులకు తీర్థప్రసాదాలను అర్చకులు అందజేశారు.

# యాడికి కాలువకు నీటి విడుదల

**పెద్దవడుగూరు, ( మనసులో మాట ) , సెప్టెంబర్ 24 :** మండలకేంద్రం మీదుగా వెళ్లే పీఏబీఆర్ దక్షిణ కాలువ నుంచి యాడికి కాలువకు తాడిపత్రి మున్సిపల్ చైర్మన జేసీ ప్రభాకర్‌రెడ్డి మంగళవారం నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా జలహారతి కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. నార్త్‌కెనాల్ నుంచి 250క్యూసెక్కులు కిష్టిపాడు రెగ్యులేటర్ వద్దకు చేరి అక్కడి నుంచి మూడు భాగాలుగా విడిపోయి రాయలచెరువు, యాడికి కెనాల్, పెండేకల్లు రిజర్వాయర్‌కు చేరడం వల్ల భూగర్భజలాలు పెంపొందుతా యన్నారు. ఈ సందర్భంగా లస్కర్ వీరాంజనేయులును జేసీ ప్రభాకర్‌రెడ్డి సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా తెలుగుయువత ఆర్గనైజింగ్ సెక్రటరీ దివాకర్‌రెడ్డి, రాష్ట్ర ఆరె కటిక సంఘం చైర్మన హరికృష్ణారావు, టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు కేశవరెడ్డి, దస్తగిరి అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

# మైనారిటీ సంక్షేమంపై శాసన మండలిలో వాడి వేడి గా చర్చ



**నంద్యాల, ( మనసులో మాట ) , సెప్టెంబర్ 24 :** ఆంధ్రప్రదేశ్ శాసన మండలిలో ఎమ్మెల్సీ ఇసాక్ భాషా గారు మైనారిటీ సంక్షేమ అంశంపై మైనారిటీ సంక్షేమ మంత్రి ఎన్.ఎమ్.డి. ఫరూక్ గారిని ప్రశ్నించారు. ముఖ్యంగా ఏపీ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా 2024%-%25లో ఎంతమంది యువతకు లబ్ది చేకూరిందనే విషయంపై ఆయన వివరణ కోరారు.దీనికి సమాధానమిస్తూ మంత్రి ఫరూక్ గారు, 2024%-%25 మరియు 2025%-%26 ఆర్థిక సంవత్సరాలకు ఒక్కో సంవత్సరానికి రూ.173.5 కోట్లు కేటాయించామని, కానీ ఇప్పటి వరకు ఆ నిధులలో ఒక్క రూపాయి కూడా విడుదల కాలేదని స్పష్టంగా అంగీకరించారు.ఇదంతా స్పష్టంగా చూపిస్తున్నది ఏమంటే, కూటమి ప్రభుత్వం కేవలం కేటాయింపులు ప్రకటించి అమలు చేయకుండా మైనారిటీలను మోసం చేస్తోంది. ఏపి మైనార్టీ కార్పోరేషన్ ద్వారా యువతకు వాగ్దానాలు చేసి మోసం చేసినట్లే, ఇమామ్%-%మౌజన్ల వేతనాల కోసం కేటాయించిన నిధులు కూడా విడుదల చేయకపోవడంతో వారు సంవత్సరం రోజులుగా వేతనాలు లేకుండా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.అలాగే,50 ఏళ్ల పైబడిన మైనారిటీలకు పింఛన్లు, హజ్ హౌస్, నూర్ భాషా కార్పొరేషన్ నిధులు,ఈద్గా, ఖబరస్తాన్ స్థలాల అభివృద్ధి,వడ్డీ లేని రుణాలు వంటి పథకాలు కేవలం ప్రకటనలకే పరిమితమైపోయాయి. 2019-24 లో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో 51,04,409 మంది మైనారిటీలకు ?21,365.13 కోట్ల నిధులు డిబిటి మరియు నాన్ డి.బి టి పద్ధతుల ద్వారా అందించడమైనది. అంతేకాక, వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఇమామ్, మౌజన్ల వేతనాలు పెంచింది. మౌజన్లకు నెలవారీ వేతనం ?3,000 నుండి ?5,000కు, ఇమామ్‌లకు ?5,000 నుండి ?10,000కు పెంచడం జరిగింది. కానీ, ప్రస్తుత కూటమి ప్రభుత్వం మాత్రం ప్రజలకు ఒకటి చెప్పి మరోటి చేస్తూ, మైనారిటీలను మబ్బి పెట్టి మోసం చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు స్పష్టంగా కనిపిస్తోంది.



# జీయస్టీ - స్థానిక ఉత్పత్తి రంగానికి ఊతం



**శ్రీకాళహస్తి, ( మనసులో మాట ) , సెప్టెంబర్ 24 :** వికసిత్ భారత్-2047 సాధనే లక్ష్యంగా ఆత్మనిర్భర్ భారత్ కు బాటలు వేస్తూ స్థానిక ఉత్పత్తి రంగానికి జీయస్టీ సంస్కరణలు ఊతమిస్తాయని తెలుగుదేశం పార్టీ, బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు ఆశాభావం వ్యక్తం చేశారు.డబుల్ ఇంజిన్ సర్కార్ డబుల్ బెనిఫిట్ ఇస్తూ, జియస్టీ 4 శ్లాబుల నుంచి 2 శ్లాబులకు పరిమితం చేయబడిందని, దీని వలన రాష్ట్రం లోని ప్రతీ కుటుంబానికి సుమారు రూ. 15,000/- ఆదా అవుతుందని తెలుపుతూ హర్షం వ్యక్తం చేశారు. కులమతాలకు అతీతంగా ప్రతీ ఒక్క వర్గానికి జీఎస్టీ పండుగ వచ్చిందని, 375 రకాల వస్తువులపై ధరలు తగ్గింపుతో జీఎస్టీ పన్ను సంస్కరణలు అమలులోకి రావడం భారతదేశ ఆర్థిక వ్యవస్థ సాధించిన గొప్ప విజయం అని కొనియాడారు. పేద, మధ్య తరగతి కుటుంబాలకు ఊరట కలిగిస్తూ, రోజువారీ అవసరాల నుంచి గృహోపయోగ వస్తువులు వరకు ప్రతీదీ అతితక్కువ ధరలలో సామాన్య ప్రజలకు అందుబాటులోకి వచ్చిందని తెలిపారు.కార్లు,బైకులు మరియు ఎలక్ట్రానిక్ వస్తువుల ధరలలో భారీ తగ్గింపు రావడం పేద,మధ్యతరగతి కుటుంబాలకు కాస్త ఊరటనిస్తోందని తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి డా.జి.దశరధాచారి,వన్నెకుల క్షత్రియ సంక్షేమం మరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ మిన్నల్ రవి, బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు తదితరులు పాల్గొన్నారు.

# స్వస్థనారి స శక్త్ పరివార్ అభినయ్ పై అవగాహన



**మడకశిర. , ( మనసులో మాట ) , సెప్టెంబర్ 24 :** మడకశిర మండలం బుల్ల సముద్రం గ్రామంలో స్వస్థనారి స శక్త్ పరివార్ అభినయ్ పై వైద్య సిబ్బంది అంగన్వాడీ కార్యకర్తలు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ఆరోగ్యంగా ఉండడానికి ఇలాంటి కార్యక్రమాల ను ప్రభుత్వం ప్రవేశపెట్టిందని ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. వైద్యాధికారులు మాట్లాడుతూ స్త్రీలు వారి ఆరోగ్య విషయం పట్ల జాగ్రత్తలు వహించాలని ప్రభుత్వం ఉచితంగా ఏర్పాటుచేసిన వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని ప్రజలకు సూచించారు. గ్రామాలలోని వైద్యులు బీపీ, షుగర్ రక్త పరీక్ష, దీర్ఘకాలిక రోగాలకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు ఇవ్వడం జరుగుతుంద నీ గ్రామీణ ప్రాంతంలోని రోగులు అవకాశం తీసుకోవాలన్నారు అంగన్వాడి అధికారులు మాట్లాడుతూ. అంగనవాడి కేంద్రాల ద్వారా స్త్రీలకు చిన్నపిల్లలకు పౌష్టికాహారాలు పంపిణీ చేయడం జరుగుతుంద నీ బాలింతలు గర్భిణులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు ఈ సందర్భంగా. అంగనవాడి సెంటర్ వారు ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్ స్టాళ్లను మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి నాయకులు అధికారులతో కలిసి పరిశీలించి గర్భిణీ స్త్రీలకు శ్రీమంత కార్యక్రమం మరియు చిన్న పిల్లలకు అన్నప్రాసన , కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పి 4 సర్వేపై శిక్షణ



**అమరావపురం, ( మనసులో మాట ) , సెప్టెంబర్ 24 :** అమరాపురం మండలం మండల పరిషత్ కార్యాలయం లో సచివాల సిబ్బంది మరియు పంచాయతీ కార్యదర్శులకు %పా% 4 సర్వేపై శిక్షణ నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ఎంపీడీవో రామారావు ఈవో ఆర్ డి సుధాకర్ మండల పరిషత్ పరిపాలన అధికారి ఆరాధ్య పాల్గొని పి 4 కుటుంబాలపై గ్రామాల్లో అధికారులు సర్వే నిర్వహించి తమకు నివేదిక అందించాలని సచివాలయ సిబ్బందికి పంచాయతీ కార్యదర్శులకు వారు సూచించారు.ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## జిల్లాలో ప్రకృతి వ్యవసాయ బృందం పర్యటన

**నంద్యాల , ( మనసులో మాట ) , సెప్టెంబర్ 24 :** రాష్ట్రంలో అమలవుతున్న ప్రకృతి వ్యవసాయ విధానాలపై అవగాహన కోసం కర్నాటక రాష్ట్రానికి చెందిన వీఆర్టీటీఐ సంస్థ నుంచి నలుగురు సభ్యులు మంగళవారం నంద్యాల జిల్లాలో పర్యటించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఆర్థిక స్థిరత్వం, స్వయం సమృద్ధి, జీవన ప్రమాణాల మెరుగుదల కోసం ఈ సంస్థ పనిచేస్తుంది. ఉపాధి అవకాశాలు, నైపుణ్య శిక్షణ, వ్యవసాయ ఆధారిత ప్రోత్సాహక చర్యలు, మార్కెట్ లింకేజీ అందిస్తూ యువత, మహిళలను బలోపేతం చేసి స్థిరమైన ఆదాయంతో జీవనవిధానం సాధించడానికి దోహదపడుతుందని ఏడీపీఎం అబ్దుల్‌సలాం అన్నారు. జిల్లాలో ప్రకృతి వ్యవసాయ క్షేత్రాలను సందర్శించి రైతులు అనుసరిస్తున్న వినూత్న పద్ధతులను తెలుసుకున్నారు. ప్యాపిలి మండలం బావిపల్లి, నేరేడుచర్ల యూనిట్లకు చెందిన ఐసీఆర్పీలు సాగు చేస్తున్న ఏటీఎం మోడళ్లను పరిశీలించారు. 1.20 ఎకరాల విస్తీర్ణంలో సాగుచేస్తున్న 18రకాల వైవిధ్య పంటల విధానాలను వారు అధ్యయనం చేశారు. సభ్యులు రాగిణి, రఘు, సందీప్, శరత్‌తోపాటు రైతుసాధికార సంస్థ సీనియర్ ప్రాజెక్టు మేనేజర్ జలాలుద్దీన్, ప్రకృతి వ్యవసాయ అదనపు ప్రాజెక్టు మేనేజర్ అబ్దుల్ సలాం, యూనిట్ ఇన్‌చార్జిలు పాల్గొన్నారు.

# మద్దిలేటి రంగస్వామి దేవాలయంలో మౌలిక వసతులను పరిశీలించిన కలెక్టర్

**నంద్యాల, ( మనసులో మాట ) , సెప్టెంబర్ 24 :** బేతంచెర్ల మండలంలోని ప్రసిద్ధ మద్దిలేటి రంగస్వామి దేవాలయాన్ని జిల్లా కలెక్టర్ శ్రీమతి జి. రాజకుమారి మంగళవారం సందర్శించారు. భక్తులు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై వచ్చిన అభిప్రాయాల నేపథ్యంలో కలెక్టర్ దేవస్థానం ఈఓ రామాంజనేయులు నుండి పూర్తి వివరాలు తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ వసతి గదులు, త్రాగునీటి సదుపాయం, పార్కింగ్ ప్రదేశాలు, పారిశుధ్య నిర్వహణ, క్యూ లైన్ దర్శనాలు, ప్రసాదాల పంపిణీ వంటి అంశాలపై సమగ్రంగా సమీక్షించారు. ప్రతి విభాగంలోనూ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని ఈఓను కలెక్టర్ ఆదేశించారు. దేవాలయం పరిధిలో ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న 40 టాయిలెట్లు, సహాయక కేంద్రం, పబ్లిక్ టాయిలెట్లు, పారిశుధ్య నిర్వహణ వంటి మౌలిక వసతులను కలెక్టర్ ప్రత్యక్షంగా పరిశీలించారు. భక్తుల సౌకర్యార్థం పనులు వేగంగా పూర్తి చేయాలని ఆమె స్పష్టం చేశారు.

**పొలం రస్తా వివాదంపై కలెక్టర్ విచారణ :**

నంద్యాల జిల్లా, డోన్ నియోజకవర్గం, బేతంచెర్ల మండలం పర్యటనలో బాగంగా మంగళవారం ఆర్.ఎస్ రంగాపురం గ్రామానికి చెందిన రైతు మధు శేఖర్ గౌడ్‌కు సంబంధించిన పొలం రస్తా వివాదం పై కూడా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి గణియా విచారణ జరిపారు. సర్వే నెంబర్ 961/బి2లో ఉన్న 7.62 ఎకరాల పొలం వెనుక భాగంలో ఉన్న మరో పొలానికి వెళ్లేందుకు రస్తా సమస్య తలెత్తడంతో ఇరు వర్గాల మధ్య వివాదం నెలకొంది. ఈ అంశంపై కలెక్టర్ ఇరుపక్షాలకు నోటీసులు జారీ



చేయాలని కలెక్టర్ ఆదేశించారు.సంబంధిత సమస్యను 15 రోజుల్లోపు పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. ఇందుకు సంబంధించిన డోన్ ఆర్డిఓ నరసింహులు, బేతంచెర్ల తహశీల్దార్ నాగమణిలు ఇరుపక్షాల నుండి నివేదికలు సేకరించి సమర్పించాల్సిందిగా కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.





# ఆయుర్వేదంతోనే ఆరోగ్యం

**- ఇంపాక్ట్ క్లబ్ ఇంటర్నేషనల్ రీజినల్ ప్రెసిడెంట్ తహసున్నిసా బేగం**

**- ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరానికి విశేష స్పందన**




**తిరుపతి, ( మనసులో మాట ) , సెప్టెంబర్ 24 :** ప్రతి ఒక్కరూ ఆయుర్వేద వైద్య విధానాన్ని అనుసరిస్తూ ఆరోగ్యంగా ఉండాలని ఇంపాక్ట్ క్లబ్ ఇంటర్నేషనల్ రీజనల్ ప్రెసిడెంట్ తహసున్నిసా బేగం పేర్కొన్నారు. జాతీయ ఆయుర్వేద దినోత్సవం సందర్భంగా ఇంపాక్ట్ క్లబ్ ఇంటర్నేషనల్, ది మెడికల్ ప్రాక్టీషనర్స్ అసోసియేషన్ సంయుక్తంగా మంగళవారం స్థానిక వివి మహల్ రోడ్డులోని రవి ఆయుర్వేద వైద్యశాలలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా తహసున్నిసాబేగం మాట్లాడుతూ ఆయుర్వేదం అంటేనే పెంచే వైద్య విధానం అన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో వెలుగు చూస్తున్న జబ్బులకు ఆయుర్వేద వైద్యం ఎంతగానో దోహదపడుతుందన్నారు. ప్రాచీన కాలం నుంచి కూడా ఆయుర్వేద వైద్యానికి గొప్ప గుర్తింపు ఉందన్నారు. కాలానుగుణంగా ఆయుర్వేద వైద్యం గురించి నేటి తరంలో చాలామందికి తెలియదన్నారు. ఈ వైద్య విధానం పట్ల అవగాహన కల్పిస్తూ రానున్న రోజుల్లో మరిన్ని ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి అవగాహన కార్యక్రమాలు చేపట్టనున్నట్టు తెలిపారు. ది మెడికల్ ప్రాక్టీసనర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ బి రాజేష్ కుమార్ మాట్లాడుతూ జీవనశైలిలో ఆరోగ్యంగా ఉన్నవారు వ్యాధులు సంభవించకుండా సంరక్షించుకునే పద్ధతులు ఆయుర్వేద వైద్య విధానంలో ఉన్నాయని తెలిపారు. జనరల్ మెడిసిన్, పంచకర్మ, తో పాటు చిన్న పిల్లల జబ్బులు, స్త్రీల వ్యాధులు, అత్యవసర శస్త్ర చికిత్సలు వంటి విభాగాలకు సంబంధించిన వైద్య సేవలు పొందవచ్చన్నారు. ఆయా జబ్బులకు సంబంధించిన వారు సమీప ప్రాంతంలోని ఆయుర్వేద వైద్య నిపుణులను సంప్రదించి వైద్య సలహాలు తీసుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. ఈ వైద్య శిబిరంలో రవి ఆయుర్వేద హాస్పిటల్ తరుపున డాక్టర్ ఎన్. రవికుమార్, డాక్టర్ పి ఎం జోత్స్న లు ఉచితంగా మందులు అందజేశారు. కార్యక్రమంలో డాక్టర్ కార్తీక్, ఇంపాక్ట్ క్లబ్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్స్ మహీంద్ర, కుమార్, ధనంజయ, సునీల్ నాయక్ తో పాటు సర్వీస్ డైరెక్టర్ జయశంకర్, సెక్రటరీ మణికంఠ, సభ్యులు, పలు ప్రాంతాల పేషెంట్స్ పాల్గొన్నారు.




## ఇమాములు, మౌజన్ లకు గౌరవ వేతనాలు ప్రవేశ పెట్టిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుదే....!



**నంద్యాల, ( మనసులో మాట ) , సెప్టెంబర్ 24 :** మైనారిటీలకు, బీసీ లకు బడ్జెట్ లేకుండా చేసిందెవరు.. బడ్జెట్ లేకుండా సంక్షేమ కార్యక్రమాల్లో కలిపేసింది మీరు..బడ్జెట్ ను నాశనం చేసింది మీరు" అంటూ రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ శాసనమండలిలో వైసిపి ఎమ్మెల్సీలకు తనదైన శైలిలో చురకలంటించారు. మంగళవారం జరిగిన శాసనమండలి సమావేశంలో వైసిపి ఎమ్మెల్సీ ఇసాక్ బాషా మైనారిటీల కు సంబంధించి కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదని, మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్, వక్ఫ్ బోర్డు,ఉర్దూ అకాడమీ తదితర అంశాలకు సంబంధించి ప్రశ్నలు లేవనెత్తారు.వైసిపి సభ్యులు అడిగిన ప్రశ్నలకు మైనారిటీ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ఘాటుగా సమాధానం ఇస్తూ, ఐదేళ్ల వైసిపి ప్రభుత్వం లో మైనారిటీలకు జరిగిన అన్యాయాన్ని వివరిస్తూ చురకలంటించారు. మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేసింది తెలుగుదేశం పార్టీ ప్రభుత్వమని, ఎన్టీఆర్, చంద్రబాబుల తోనే మైనారిటీల సంక్షేమానికి పునాదులు పడ్డాయని మంత్రి ఫరూక్ అన్నారు. అప్పటి వరకు మైనారిటీలకు ఒక్క రూపాయి ఏమైనా ఉన్నదా..? బడ్జెట్ ఏమైనా కేటాయించారా..? ఇమాములు, మౌజన్లకు గౌరవ వేతనాలు ప్రవేశపెట్టిందే చంద్రబాబు..! మీరేమైనా పెట్టారా..? రూపాయి ఇచ్చారా..? అంటూ వైసిపి ఎమ్మెల్సీ లపై మంత్రి ఫరూక్ విరుచుకుపడ్డారు. మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా 2014-19 లో 86,332 మంది కి రుణ సాయం అందించడం జరిగిందని, 2019-2024 మధ్య ఐదేళ్లలో మైనారిటీ లబ్ధిదారులకు రూపాయి కూడా ఇవ్వలేదని.. ఇది రికార్డెడ్.. కావాలంటే మీకు పంపిస్తా.. చూడండి అంటూ వైసీపీ సభ్యులకు అధికారిక లెక్కల పత్రాలను చూపిస్తూ మంత్రి ఫరూక్ చురకలాంటించారు .వక్ఫ్ బోర్డును వేయడం జరిగిందని, సెంట్రల్ యాక్ట్ వచ్చినా వక్ఫ్ బోర్డును చంద్రబాబు ధైర్యంగా వేశారని, దేశంలో ఎవరూ వెయ్యలేదని, వక్ఫ్ బోర్డును స్ట్రీమ్ లైన్ చేసిందే తెలుగుదేశం పార్టీనే, ఇమాములు,మౌజనులు, పాస్టర్లకు గౌరవ వేతనాలు ఇచ్చాం.. ఇవన్నీ మేమే చేశాం.. మీరేమైనా చేశారా ? అని ప్రశ్నించారు. వాస్తవాలను గుర్తించాలని వైసిపి ఎమ్మెల్సీలను ఉద్దేశించి మైనారిటీ మంత్రి ఫరూక్ ఘాటుగా హితవు పలికారు.ప్రస్తుత ఏడాదిలో 86,000 కు పైగా దరఖాస్తులు రుణాల కోసం వచ్చాయని,19,790 మంది లబ్ధిదారులను అర్హులుగా గుర్తించడం జరిగిందని, ఆర్థిక ఇబ్బందులను అధిగమించి అందరికీ రుణాలు ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని మంత్రి ఫరూక్ స్పష్టం చేశారు.

# నకిలీ సంతకం

**అనంతపురం, ( మనసులో మాట ) , సెప్టెంబర్ 24 :** ఫోర్జరీ సంతకాలతో తన ఉద్యోగ విరమణ ప్రయోజనాలను ఇతరులకు వర్తింపజేయాలని ఓ ఉద్యోగి ప్రయత్నించిన సంఘటన జలవనరుల శాఖ హెచ్చెల్సీ విభాగంలో జరిగింది. ఆ ఉద్యోగి తన సర్వీస్ రిజిస్టర్ (ఎస్ఆర్)ను అధికారుల అనుమతి లేకుండా ఇంటికి తీసుకెళ్లి అందులో నామినీగా ఉన్న భార్య పేరు స్థానంలో వేరే వ్యక్తి పేరు రాసి, గుట్టు చప్పుడు కాకుండా తెచ్చి మళ్లీ ఆఫీసలో పెట్టేశాడు. ఆశాఖలో ఓ ఇంజనీరు, మరో ముగ్గురు ఉద్యోగులు ఈ తతంగానికి సహకరించినట్లు తెలిసింది. దాదాపు పది రోజుల కిందట జరిగిన ఈ వ్యవహారం ఆనోటా ఈనోటా ఇటీవల వెలుగు చూసింది.

**ఘటన వెనుక ఓ ఇంజనీరు, ఉద్యోగులు**

జలవనరుల శాఖ హెచ్చెల్సీలో సీనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న ఓ ఉద్యోగి మద్యానికి బానిసై విధులకు సక్రమంగా హాజరుకావడం లేదని ఆశాఖలో చెబుతున్నారు. ఆయన వేధింపులు భరించలేక నాలుగేళ్ల కిందట భార్య ఆత్మహత్యకు పాల్పడినట్లు సమాచారం. ఈక్రమంలో తన రిటైర్మెంట్ ప్రయోజనాలు థర్డ్‌పార్టీ (వేరేవ్యక్తి)కి వర్తింప చేయాలని భావించాడు. ఇందుకు తన ఎస్ఆర్‌లో మార్పులు చేయాలని ఆశాఖలో అధికారులను అడిగాడు. వారు నిరాకరించడంతో ఎస్ఆర్‌ను అనుమతి లేకుండా ఇంటికి తీసుకెళ్లి భార్యపేరు స్థానంలో వేరేవ్యక్తి పేరు రాశాడు. దానిపై హెచ్చెల్సీ ఎస్ఈ, డివిజన ఈఈతో పాటు ఇతర అధికారుల సంతకాలను పోర్జరీ చేశాడు. తర్వాత ఎస్ఆర్‌ను కార్యాలయంలో యథాతథంగా పెట్టేశారు. ఆ ఉద్యోగిపై అనుమానంతో డివిజన ఈఈ ఎస్ఆర్‌ను తెప్పించుకుని పరిశీలించారు. అందులో ఎస్ఈ, తాను చేయకపోయినా సంతకాలు ఉండటంతో ఉద్యోగిని ప్రశ్నించారు. అంతటితో ఆగకుండా విషయాన్ని ఎస్ఈకి చేరవేశారు. దీంతో అసలు విషయం బయటకు వచ్చింది. ఆ ఉద్యోగికి సంతకాలు పోర్జరీ, నామినీగా భార్యపేరు స్థానంలో వేరే వ్యక్తిపేరు నమోదు చేయించడంలో ఓ ఇంజనీరుతో పాటు మరో ముగ్గురు ఉద్యోగులు సహకరించినట్లు సమాచారం.

**అధికారిపై దౌర్జన్యం**

తన సంతకాల ఫోర్జరీ విషయాన్ని గుర్తించిన అధికారిపై ఆ ఉద్యోగి దౌర్జన్యానికి దిగినట్లు సమాచారం. ఎస్ఆర్‌లో తప్పుడు వివరాలు నమోదు చేసినట్లు గుర్తించి డివిజన ఈఈ విషయాన్ని ఆశాఖ ఎస్ఈ దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ఎస్ఆర్‌ను పరిశీలించిన ఎస్ఈ, ఈఈలు తాము చేయకుండానే తమ సంతకాలు అందులోకి ఎలా వచ్చాయని ఆరా తీశారు.

# వినూత్న రకాల సాగులో రైతులు నాణ్యమైన విత్తనాలను వాడుకోవాలి

**- ఉద్యాన పంటలను పరిశీలించి, రైతులకు పలు సూచనలు ఇచ్చిన జిల్లా కలెక్టర్**

**- జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా**





**నంద్యాల, ( మనసులో మాట ) , సెప్టెంబర్ 24 :** బేతంచెర్ల మండలంలోని ఎంబాయి, సీతారామపురం గ్రామాలను సందర్శించి ఉద్యాన పంటల పరిస్థితిని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మంగళవారం ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఉల్లి వ్యాపారులు, రైతులతో ముఖాముఖి జరిపి పంటల దిగుబడి, ఆదాయం, లాభనష్టాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. స్థానికంగా లభించే నాటు రకాలకే పరిమితం కాకుండా అధిక దిగుబడి ఇచ్చే వినూత్న రకాలను సాగు చేయాలని, నాణ్యమైన విత్తనాలను వాడుకోవాలని కలెక్టర్ సూచించారు. డ్రిప్ ఇరిగేషన్ ద్వారా ఎరువుల వినియోగం పెరగడం వల్ల దిగుబడి మెరుగుపడి రైతులకు మంచి ఆదాయం వస్తుందని వివరించారు. రైతులు ఉల్లిపంటకు ప్రస్తుతం క్వింటాల్ ధర రూ.650 నుండి రూ.700 మాత్రమే ఉన్నందున గిట్టుబాటు ధర లభించడం లేదని కలెక్టర్‌కు నివేదించారు.రైతు ప్రభాకర్ రెడ్డి మల్చింగ్ పద్ధతిలో సాగుచేసిన దానిమ్మ పంటను కలెక్టర్ పరిశీలించారు. ఈ విధానం వల్ల రసాయనాలు, చీడపీడల బెడద తగ్గుతుందని ఆమె అభిప్రాయపడ్డారు. అధిక ఆదాయం ఇచ్చే పంటల వైపు దృష్టి సారించాలని, ఉద్యాన శాఖ అధికారుల సూచనలు పాటించాలని రైతులకు సూచించారు. ఎంబాయి గ్రామంలో అరటి, మామిడి పంటలు అధికంగా సాగుతున్నాయని రైతులు వివరించగా, మామిడి పంట ఉమ్మడి కర్నూలు జిల్లాకు ప్రత్యేక గుర్తింపు తెచ్చిందని కలెక్టర్ పేర్కొన్నారు. రైతులు ఫ్రూట్ కేర్ యాక్టివిటీ కింద మామిడి, దానిమ్మలకు సదుపాయాలు కల్పించాలని కోరగా, ఈ సంవత్సరం నుంచే అమలు చేస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు. అదే గ్రామంలో రైతు మహబూబ్ బాషా 40 సెంట్ల భూమిలో ట్రెల్లిసింగ్ పద్ధతిలో సాగుచేసిన టమోటా పంటను కలెక్టర్ పరిశీలించారు. గత సంవత్సరం నాలుగు కోతల ద్వారా దిగుబడి సాధించి అధిక లాభాలు పొందినట్లు, ఈ ఏడాది కూడా మంచి దిగుబడి వచ్చిందని రైతు వివరించారు. అనంతరం సీతారామపురం గ్రామంలో పాలెం యుగంధర్ రెడ్డి వేసిన షేడ్ నెట్ నర్సరీని సందర్శించిన కలెక్టర్ అరటి, మిరప, చామంతి టిష్యూ కల్చర్ మొక్కలను పరిశీలించారు. ఈ నర్సరీ ద్వారా చుట్టుపక్కల ప్రాంతాలకు నార్లు సరఫరా చేసి అధిక లాభాలు పొందుతున్నట్టు రైతు వివరించగా, ప్రభుత్వం సబ్సిడీతో అందించిన ఈ సదుపాయాన్ని ఉపయోగించి మంచి ఆదాయం పొందుతున్నానని కలెక్టర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. తరువాత ఉద్యాన, పూల సాగు రైతులతో కలెక్టర్ ముఖాముఖి జరిపి వివరాలు తెలుసుకున్నారు. సీతారామపురం గ్రామంలో సుమారు 900 ఎకరాల్లో పూల సాగుతో పాటు అరటి, బత్తాయి, చామంతి, ఉల్లి, టమోటా పంటలను సాగు చేస్తున్నట్లు రైతులు తెలిపారు. ఈ ప్రాంతం ఉద్యాన పంటలకు అనుకూలమని కలెక్టర్ అభిప్రాయపడ్డారు. రైతు భూపాల్ రెడ్డి నాలుగు ఎకరాల్లో సాగుచేసిన అంజూరు పంటను కలెక్టర్ పరిశీలించారు. నూతనంగా సాగు చేస్తున్న "డయానా" రకం ద్వారా రూ.10 లక్షల ఆదాయం పొందుతున్నానని రైతు వివరించారు. ఈ రకం ఎండు అంజూరుకు అనుకూలమని, ఇందుకోసం ఏర్పాటు చేసిన డ్రై యూనిట్‌ను కూడా కలెక్టర్ పరిశీలించారు.ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్యాక్ హౌస్‌ను సందర్శించిన కలెక్టర్, అనంతరం రైతు రామేశ్వర్ రెడ్డి వేసిన చామంతి పంటను పరిశీలించారు. సెంటెడ్ ఎల్లో, పేపర్ ఎల్లో, బుల్లెట్ రకాలను సాగు చేస్తున్న రైతును అభినందిస్తూ, పూల సాగు ద్వారా లాభాల వివరాలు అడిగి తెలుసుకున్నారు. రైతులకు ఎప్పటికప్పుడు సాంకేతిక సలహాలు ఇవ్వడంతో పాటు, అవగాహన కార్యక్రమాలు అందించాలని ఉద్యాన శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అధిక దిగుబడి ఇచ్చే పంటల ఉత్పత్తిని ప్రోత్సహించాల్సిన అవసరాన్ని ఆమె ఉటంకించారు.

# బోగస్ ఉత్తర్వులతో అవుట్ సోర్సింగ్ ఉద్యోగం..!

**కర్నూలు, ( మనసులో మాట ) , సెప్టెంబర్ 24 :** నిరుద్యోగ యువతకు ఉద్యోగాల పేరిట వల వేశారు. నకిలీ సీల్, ఫోర్జరీ సంతకాలతో బోగస్ ఉత్తర్వులు సృష్టించారు. దర్జాగా ప్రభుత్వ పాఠశాలకు ప్రధానోపాధ్యాయుడిని సైతం నమ్మించారు. అవుట్ సోర్సింగ్ సోషల్ టీచర్‌గా విధుల్లో చేర్పించారు. ఆ పాఠశాలలో నెల రోజులు విధులు నిర్వర్తించిన ఆమె జీతం కోసం సీఎఫఎంఎస్ ఖాతా నంబరు చెప్పాలని ప్రధానోపాధ్యాయుడిని అగడంతో ఈ భాగోతం వెలుగులోకి వచ్చింది. బోగస్ ఉత్తర్వులు సృష్టించి మోసాలకు పాల్పడిన ముగ్గురు వ్యక్తులపై మంగళవారం కర్నూలు డీఈవో శామ్యూల్‌పాల్ ఎస్పీ విక్రాంత్ పాటిల్‌కు ఫిర్యాదు చేశారు. కర్నూలు నగరానికి చెందిన కృష్ణమూర్తి అలియాస్ ఎం.త్రిమూర్తిరావు అనే వ్యక్తి రాష్ట్ర సచివాలయంలోని సమగ్ర శిక్షా కార్యాలయంలో అసిస్టెంట్ డైరెక్టర్‌గా పని చేస్తున్నట్లు నిరుద్యోగులను నమ్మించాడు. అంతేకాదు మండల విద్యాశాఖ అధికారి (ఎంఈవో), పాఠశాల ప్రధానోపాధ్యాయులను సైతం బోల్తా కొట్టించాడు. కర్నూలు నగరం నంద్యాల చెక్‌పోస్టు ప్రాంతానికి చెందిన పీఆర్ పింకి అనే మహిళ గుంటూరులో స్థిరపడ్డారు. ఆమెకు జోహరాపురం ఇందిరమ్మ కాలనీలో నగరపాలక ప్రాథమిక పాఠశాలలో (కల్లూరు దర్వాజ) అవుట్ సోర్సింగ్ సోషల్ టీచర్ ఉద్యోగం ఇస్తున్నట్లుగా, జిల్లా విద్యాశాఖ అధికారి (డీఈఓ), సమగ్ర శిక్ష ఎక్స్-అఫిషియో ప్రాజెక్ట్ కో-ఆర్డినేటర్ నకిలీ సీల్, ఫోర్జరీ సంతకాలతో బోగస్ ఉత్తర్వులు సృష్టించారు. ఆ ఉత్తర్వులపై అర్బన్ ఎంఈఓ సంతకాలు ఉన్నాయి. సమగ్ర శిక్ష అసిస్టెంట్ డైరెక్టరు (ఏడీ)గా చెప్పుకుంటున్న కృష్ణమూర్తి అలియాస్ ఎం.త్రిమూర్తిరావు, మరో ఇద్దరు వ్యక్తులు ఓ కారులో పీఆర్ పింకితో కలసి జోహరాపురంలోని నగరపాలక ప్రాథమిక పాఠశాలకు వెళ్లారు. ప్రధానోపాధ్యాయుడు మల్లేశ్‌తో కృష్ణమూర్తి ఎస్ఎసఏ ఏడీగా పరిచయం చేసుకుని అవుట్ సోర్సింగ్ సోషల్ టీచర్‌గా పీఆర్ పింకిని విధుల్లో చేర్పించారు. ఇంతదాక సవ్యంగా సాగిపోయింది. విధుల్లో చేరిన బోగస్ టీచర్ పింకి నెల రోజుల పాఠశాలలో విధులు నిర్వర్తించింది. ఆ తరువాత జీతం కోసం సీఎఫఎంఎస్ ఖాతా ఐడీ నంబరు కావాలని హెచ్ఎం మల్లేశ్‌ను అగడడంతో అనుమానం వచ్చి డీఈవో శామ్యూల్ పాల్ దృష్టికి తీసుకెళ్లారు. ఆ ఉత్తర్వులు పరిశీలించిన ఆయన అది బోగస్ ఉత్తర్వు అని తేలిపోయింది.

# డిజిటల్ అరెస్టు, సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి




**నంద్యాల, ( మనసులో మాట ) , సెప్టెంబర్ 24 :** డిజిటల్ అరెస్టు పేరుతో సైబర్ నేరగాళ్ళు పోలీసులమని, సీబీఐ అధికారులమని లేదా ఇతర ప్రభుత్వ అధికారులుగా నటిస్తూ వీడియో కాల్స్ చేస్తూ మీ మీద కేసు నమోదైందని, గంజాయి, డ్రగ్స్ కేసుల్లో ఇరుక్కున్నారని, మీరు అక్రమ కార్యకలాపాల్లో పాల్గొన్నారని, మీ పేరు మీద కోరియర్ వచ్చిందని అందులో డ్రగ్స్ ఉన్నాయని లేదా మీ సిమ్/బ్యాంక్ ఖాతా కు వాడబడిందని వచ్చే కాల్స్ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నంద్యాల జిల్లా ఎస్పీ శ్రీ సునీల్ షెరాన్ ఐపిఎస్ విజ్ఞప్తి చేశారు. మంగళవారం నాడు స్థానిక జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పోలీసులు ఎప్పుడూ వీడియో, ఆడియో కాల్స్ చేయరన్న విషయం గ్రహించాలన్నారు.ఎవరికీ కూడా వీడియో కాల్ ద్వారా అరెస్టు గురించి సమాచారం చెప్పడం పోలీసుల పని కాదన్నారు. సైబర్ నేరాల్లో సొమ్ము రికవరీకి అవకాశం గంటలోపే... అప్రమత్తతే కీలక అని అన్నారు. సైబర్ నేరాలలో ముఖ్యంగా లోన్ యాప్ మోసాలు చిన్న మొత్తంలో అప్పు ఇచ్చి, పెద్ద మొత్తంలో వసూలు చేస్తున్నారని తెలిపారు.ఉద్యోగ మోసాలు అధిక జీతాలు వాగ్దానం చేసి, రిజిస్ట్రేషన్ లేదా ట్రైనింగ్ పేరుతో డబ్బులు దోచుకుంటున్నారని,ఆన్‌లైన్ షాపింగ్ మోసాలు ఆకర్షణీయ ఆఫర్లు చూపించి వస్తువులు పంపకుండా మోసం చేస్తున్నారని తెలిపారు.ఇన్వెస్ట్‌మెంట్ మోసాలు క్రిప్టో, షేర్లు, ట్రేడింగ్ పేరుతో ఎక్కువ లాభాలు వస్తాయని చెప్పి మోసం చేస్తున్నారు. ఫేక్ ఈ-కామర్స్, ఓఎల్ఎక్స్ మోసాలు నకిలీ కొనుగోలు,అమ్మకాలు చేస్తూ క్యూఆర్ కోడ్, తప్పుడు చెల్లింపుల ద్వారా డబ్బు పోగొట్టుకుంటున్నారని రోమాన్స్,డేటింగ్ మోసాలు, సోషల్ మీడియా ద్వారా నమ్మకం కలిగించి తరువాత అత్యవసరాల పేరుతో డబ్బు అడుగుతారని అన్నారు. సోషల్ మీడియా మోసాలు నకిలీ ప్రొఫైళ్లతో బంధువులు, స్నేహితుల పేరుతో డబ్బులు అడుగుతున్నారు. ఓటిపి, కెవైసి మోసాలు ద్వారా బ్యాంక్ వివరాలు, వన్ టైమ్ పాస్‌వర్డ్ తీసుకొని ఖాతాలను ఖాళీ చేస్తున్నారని అన్నారు.ఎవరైనా తెలియని వ్యక్తులు కాల్ చేసి భయభ్రాంతులకు గురి చేస్తే అటువంటి ఫోన్ నెంబర్లను బ్లాక్ చేసి ఆ సమాచారాన్ని స్థానిక పోలీస్ స్టేషన్లో గాని లేదా డయల్ 100 ద్వారా గానీ సమాచారం అందించాలన్నారు.ప్రజలు ఎవరితోనూ వ్యక్తిగత వివరాలు, బ్యాంక్ సమాచారం, ఓటిపి పంచుకోవద్దని ఎస్పీ సూచించారు.డిజిటల్ అరెస్టు పేరుతో సైబర్ నేరగాళ్ళు పోలీసులమని, సీబీఐ అధికారులమని లేదా ఇతర ప్రభుత్వ అధికారులుగా నటిస్తూ వీడియో కాల్స్ చేస్తూ మీ మీద కేసు నమోదైందని, గంజాయి, డ్రగ్స్ కేసుల్లో ఇరుక్కున్నారని, మీరు అక్రమ కార్యకలాపాల్లో పాల్గొన్నారని, మీ పేరు మీద కోరియర్ వచ్చిందని అందులో డ్రగ్స్ ఉన్నాయని లేదా మీ సిమ్/బ్యాంక్ ఖాతా కు వాడబడిందని వచ్చే కాల్స్ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నంద్యాల జిల్లా ఎస్పీ శ్రీ సునీల్ షెరాన్ ఐపిఎస్ విజ్ఞప్తి చేశారు. మంగళవారం నాడు స్థానిక జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పోలీసులు ఎప్పుడూ వీడియో, ఆడియో కాల్స్ చేయరన్న విషయం గ్రహించాలన్నారు. ఎలాంటి సైబర్ మోసం జరిగిన వెంటనే 1930 నంబర్‌కి కాల్ చేయాలని లేదా %www.cybercrime.gov.in% వెబ్‌సైట్‌లో ఫిర్యాదు చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.సైబర్ నేరం జరిగిన గంటలోపే ఫిర్యాదు చేస్తే సైబర్ నేరగాళ్లు దోచుకున్న సొమ్మునంతా తిరిగి రికవరీ చేసి ఇప్పించేందుకు పోలీసులకు అవకాశం ఉంటుందని, సైబర్ నేరాల్లో సొమ్ము రికవరీకి అవకాశం గంటలోపే... అప్రమత్తతే కీలక అని అన్నారు. సైబర్ నేరాలలో ముఖ్యంగా లోన్ యాప్ మోసాలు చిన్న మొత్తంలో అప్పు ఇచ్చి, పెద్ద మొత్తంలో వసూలు చేస్తున్నారని తెలిపారు.ఉద్యోగ మోసాలు అధిక జీతాలు వాగ్దానం చేసి, రిజిస్ట్రేషన్ లేదా ట్రైనింగ్ పేరుతో డబ్బులు దోచుకుంటున్నారని,ఆన్‌లైన్ షాపింగ్ మోసాలు ఆకర్షణీయ ఆఫర్లు చూపించి వస్తువులు పంపకుండా మోసం చేస్తున్నారని తెలిపారు. గంటలోపే అప్రమత్తతే కీలకమని అది "గోల్డెన్ అవర్" అని జిల్లా ఎస్పీ గారు జిల్లా ప్రజలకు విజ్ఞప్తి చేశారు.




# కబ్జా కు గురైన ప్రభుత్వ భూములను కాపాడండి

**- రెవిన్యూ అధికారులకు సిపిఎం ,నాయకులు వినతి**

**మడకశిర, ( మనసులో మాట ) , సెప్టెంబర్ 24 :** శ్రీ సత్య సాయి జిల్లా మడకశిర నియోజకవర్గం మడకశిర మండలం గౌడనహల్లి పంచాయతీ లో కబ్జాకు గురైన వందలాది ఎకరాల ప్రభుత్వ భూములను కాపాడండి సిపిఎం నాయకులు జిల్లా రెవెన్యూ అధికారి కి వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ1993 సంవత్సరానికి వందల ఎకరాల్లో ఉన్న ప్రభుత్వ భూములు 2025 నాటికి ఒక్క సెంటు కూడా భూమి లేకుండా మాయం చేసిన భూ కబ్జాదారులు ఆఖరికి చెరువులు కుంటలు బావులు వంకలు గ్రామకంఠం కూడా వదలకుండా స్వాహా చేసినట్లు వారు ఫిర్యాదుల పేర్కొన్నారు. భూ కబ్జాదారులు అక్రమంగా తమ ఖాతాల్లోకి ఎక్కించుకున్న ప్రభుత్వ భూములపై గత కొన్నే ళ్లుగా లక్షల్లో బ్యాంకుల్లో రుణాలు తీసుకున్నారన్నారు . డీసీల్యాండ్ చెరువులు వాగులు గ్రామ కంఠంలోనూ రియల్ ఎస్టేట్ వ్యాపారులు వ్యాపారం చేస్తున్నారని వారి నుండి ప్రభుత్వ భూములను కాపాడాలని మడకశిర కు విచ్చేసిన సత్యసాయి జిల్లా రెవెన్యూ అధికారి కి సిపిఎం నాయకులు వీరేష్ ఆధ్వర్యంలో వినతిపత్రాన్ని సమర్పించారు శ్రీ సత్యసాయి జిల్లాలోని మడకశిర మండలంలోని గౌడహల్లి పంచాయతీలో జరిగిన ప్రభుత్వ భూముల కబ్జా దాదాపుగా జిల్లాలో నే ఎక్కడ జరగలేదని వారు ఆరోపించారు .వెంటనే గ్రామపంచాయతీ లోని ప్రభుత్వ భూములు 1993 సంవత్సరం ముందు ఎక్కడెక్కడ ఉన్నాయో అవి ఇప్పుడు ఎవరెవరి పేరిట వన్ బి లకు ఎక్కాయో అనే దానిపై పరిశీలించి అవి వారికి ఏ విధంగా సంక్రమించాయి అనేదానిపై విచారణ జరిపి అక్రమంగా ప్రభుత్వాన్ని చీట్ చేసి ప్రభుత్వ భూములను కబ్జా చేశారో అలాంటి వారిపై కఠిన చర్యలు చర్యలు తీసుకోవడంతో పాటు కబ్జా చేసిన భూములపై బ్యాంకుల్లో తీసుకున్న రుణాలను రద్దుచేసి అరుణాలను మళ్లీ బ్యాంకుకు రికవరీ చేసే విధంగా చర్యలు చేపట్టాలని వారు రెవిన్యూ అధికారిని కోరారు. ఇకమీదట ప్రభుత్వ భూములు ఆక్రమణకు గురి కాకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు షాహిద్, మహేంద్ర, గణేష్, తదితరులు పాల్గొన్నారు.



**జిల్లా రెవెన్యూ అధికారి సూర్య నారాయణ రెడ్డి గారికి సీపీఎం నాయకులు వినతి పత్రం అందజేశారు**

1993 సంవత్సరానికి వందల ఎకరాలలో ఉన్న ప్రభుత్వ భూమి 2025 నాటికి ఒక్క సెంటు కూడా లేకుండా మాయం చేసిన బూ కబ్జాదారులు. ఆఖరికి చెరువులు,కుంటలు, బావులు, వంక,గ్రామ కంఠం కూడా వదలకుండా స్వాహా . ఈబి సందర్భంగా సీపీఎం నాయకులు మాట్లాడుతూ బూ కబ్జాదారులు అక్రమంగా ఖాతాల్లోకి ఎక్కించుకొన్న ప్రభుత్వ భూములపై గత కొన్నేళ్లుగా లక్షల్లో బ్యాంక్ లోన్ తీసుకొన్నారన్నారు, వెంటనే డిసి లాండ్స్, చెరువు, వాగులు, గ్రామ కంఠం ల ను రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులు బూ కబ్జాదారులు నుండి కాపాడాలని మడకశిర కి విచ్చేసిన సత్య సాయి జిల్లా రెవిన్యూ అధికారి గారికి సీపీఎం నాయకులు ఈరేష్ ,తదితరులు వినతి పత్రం అందజేశారు . శ్రీ సత్య జిల్లా లోనే మడకశిర మండలం లోని గౌడనహల్లి జరిగిన ప్రభుత్వ భూముల కబ్జా దాదాపుగా జిల్లాలో ఎక్కడ జరగలేదేమో అన్నారు.. డీసీల్యాండ్ చెరువులు వాగులు గ్రామ కంఠంలోనూ రియల్ ఎస్టేట్ వ్యాపారులు వ్యాపారం చేస్తున్నారని వారి నుండి ప్రభుత్వ భూములను కాపాడాలని మడకశిర కు విచ్చేసిన సత్యసాయి జిల్లా రెవెన్యూ అధికారి కి సిపిఎం నాయకులు వీరేష్ ఆధ్వర్యంలో వినతిపత్రాన్ని సమర్పించారు శ్రీ సత్యసాయి జిల్లాలోని మడకశిర మండలంలోని గౌడహల్లి పంచాయతీలో జరిగిన ప్రభుత్వ భూముల కబ్జా దాదాపుగా జిల్లాలో నే ఎక్కడ జరగలేదని వారు ఆరోపించారు . వెంటనే గౌడనహల్లి గ్రామ పంచాయతీ లోని ప్రభుత్వ భూములు 1993 సంవత్సరం ముందు ఎక్కడెక్కడ ఉన్నయో అవి ఇప్పుడు ఎవరెవరి 1బి లలో ఉన్నాయో చూసి అవి వారికి ఏ విధంగా సంక్రమించాయి అనేది విచారణ జరిపి అక్రమంగా ప్రభుత్వాన్ని చీట్ చేసి ఖాతాల్లోకి ఎక్కించుకొన్నా వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, అలాంటి భూములపై తీసుకొన్న బ్యాంక్ లోన్ లని వారి నుండే రాబట్టాలని కోరారు .

# ఆర్డీటీ సంస్థను నిలబెట్టడం కూటమి ప్రభుత్వంతోనే సాధ్యం



**మడకశిర, ( మనసులో మాట ) , సెప్టెంబర్ 24 :** ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఉన్న రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్(ఆర్డీటీ) సంస్థకు అన్ని విధాలా అండగా నిలబడి, ఆ సంస్థను నిలబెట్టడం కూటమి ప్రభుత్వంతోనే సాధ్యం అని మడకశిర శాసనసభ్యులు, టీటీడీ పాలకమండలి సభ్యులు ఎం.ఎస్.రాజు అన్నారు..అసెంబ్లీ వర్షాకాల సమావేశాల సందర్భంగా అసెంబ్లీ ప్రాంగణంలోని మీడియా పాయింట్ వద్ద ఉమ్మడి అనంతపురంజిల్లా ఎమ్మెల్యేలతో కలిసి ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ ఆర్డీటీ సంస్థ ఉమ్మడి అనంతపురంజిల్లాకు ఒక వరం లాంటిదని. దాదాపు 4వేల గ్రామాల్లో సేవలు అందిస్తోంద ని 70వేల ఇళ్లు పేదలకు నిర్మించి ఇచ్చిందన్నారు అనంతపురంజిల్లాను హార్టికల్చర్ హబ్ గా మార్చిన ఘనత ఆర్డీటీ సంస్థద నీ పేదవారి పిల్లలను దేశవిదేశాలు, ఇతర రాష్ట్రాల్లో చదివిస్తోంద నీ. 600పడకల ఆసుపత్రిని పెట్టి బత్తలపల్లి, కనేకల్లు, కళ్యాణదుర్గం, అనంతపురం, రాయలసీమలోని ఇతర ప్రాంతాల ప్రజలకు వైద్య సేవలను ఉచితంగా అందిస్తోంద న్నారు. ఎఫ్.సీ.ఆర్.ఐ రెన్యూవల్ కోసం దరఖాస్తు చేసుకుంటే గత ప్రభుత్వం కేంద్రం దృష్టికి తీసుకెళ్లకుండా నిర్లక్ష్యం చేసిందనీ. నేడు ఆ నెపాన్ని కూటమి ప్రభుత్వంపై నెట్టేందుకు వైసీపీ నేతలు ప్రయత్నిస్తున్నార నీ. ఆర్డీటీకి ఎఫ్.సీ.ఆర్.ఐ రెన్యూవల్ సాధించి ఆ సంస్థను నిలబెట్టేవరకు మేం ప్రభుత్వం నుండి కృషి చేస్తామని. మంత్రి నారా లోకేష్ సారథ్యంలో ఆర్డీటీకి ఎఫ్.సీ.ఆర్.ఐ రెన్యూవల్ చేపిస్తామని ఈ విషయాన్ని మంత్రి లోకేష్ ప్రధాని దృష్టికి కూడా తీసుకెళ్లి సమస్యను పరిష్కరిస్తాం. రెన్యూవల్ వచ్చే వరకు మేం ఆర్డీటీకీ అండగా నిలుస్తామని అనంతపురంజిల్లా ప్రజలు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు.మేం ఆర్డీటీ సంస్థను నిలబెట్టడం కోసం తీవ్రంగా కృషి చేస్తున్నామని. ఆర్డీటీని నిలబెట్టడం కూటమి ప్రభుత్వం బాధ్యత అని మంత్రి నారా లోకేష్ జిల్లా ప్రజలకు చెప్పాలని చెప్పారు. ఖచ్చితంగా ఆర్డీటీ సంస్థను కాపాడుకుంటామన్నారు..



# తహసీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన జాయింట్ కలెక్టర్



**నంద్యాల, ( మనసులో మాట ) , సెప్టెంబర్ 24 :** నంద్యాల జిల్లా, ఉయ్యాలవాడ తాసిల్దార్ కార్యాలయాన్ని మంగళవారం జిల్లా జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ సి.విష్ణు చరణ్ మాట్లాడుతూ.... రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి అధిక ప్రాధాన్యత నిస్తోందన్నారు. పి జి ఆర్ ఎస్ కార్యక్రమం ద్వారా వచ్చే అర్జీలు పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు క్లియర్ చేయాలని వీఆర్వోలకు సూచించారు.అర్జీ దారులను పదేపదే కార్యాలయాల చుట్టూ తిప్పుకోకుండా వారికి అర్థమయ్యే విధంగా ఎండార్స్మెంటు క్లియర్ గా ఇవ్వాలన్నారు. ఉయ్యాలవాడ మండలంలో ఎక్కువగా భూ సమస్యలపై ఫిర్యాదులు వస్తున్నాయని భూ సమస్యల పరిష్కారానికి తాసిల్దార్ కార్యాలయ సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ సి .విష్ణు చరణ్ పిజిఆర్ఎస్ అర్జీలను ఎలా క్లియర్ చేస్తున్నారు, అర్జీదారునికి ఎండార్స్మెంట్ ఎలా ఇస్తున్నారు, తదితర వివరాలను వీఆర్వోలకు సూచించారు. ఈ సందర్భంగా పలు రెవిన్యూ అంశాలకు సంబంధించి తహసిల్దార్, విఆర్వోలకు దిశ నిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ప్రసాద్, ఆర్ ఐ, విఆర్వోలు, తదితరులు పాల్గొన్నారు.

# సేంద్రియ ఎరువులను అమ్ముకోవద్దు : ఏడీఏ



**నంబులపూలకుంట, ( మనసులో మాట ) , సెప్టెంబర్ 24 :** సేంద్రియ ఎరువుల ను పక్కరాష్ట్రాలకు విక్రయించకుండా, పొలాలకు వినియోగించుకోవాలని రైతులకు ఏడీఏ సనావుల్లా సూచించారు. మండలపరిధిలోని వెలిచెల మల, పడమర నడింపల్లిల్లో మంగళవారం 'పొలం పిలుస్తోంది' కార్యక్ర మాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఏడీఏ మాట్లాడుతూ... సేంద్రియ ఎరువకులతో తక్కువ పెట్టుబడితో నాణ్య మైన పంటలు పండించవచ్చని తెలిపారు. ఏఓలు లోకేశ్వర్‌రెడ్డి, ప్రతాప్ రెడ్డి, ఏఈఓ శిరీష, సిబ్బంది రాధ, నారాయణస్వామి రైతులు పాల్గొన్నారు. నల్లమాడ: మండలంలోని అరవవాండ్లపల్లి తండాలో మంగళ వారం వ్యవసాయ విస్తరణాధికారి రంగచారి ఆధ్వర్యంలో పొలం పిలు స్తోంది కార్యక్రమం నిర్వహించారు. పంటలకు సేంద్రియ ఎరువులు వాడితే కలిగే లాభాలు, రసాయనిక ఎరువుల వల్ల నష్టాలను ఆయన వివరించారు. ఏఈఓలు, వీహెచఏలు, రైతులు పాల్గొన్నారు. తనకల్లు : మండలంలోని గంగసానిపల్లిలో మంగళవారం వ్యవ సాయ శాఖ ఆధ్వర్యంలో 'పొలం పిలుస్తోంది' కార్యక్రమం నిర్వహిం చారు. రైతులకు సేంద్రియ వ్యవసాయంపై అవగాహన కల్పించారు. అలాగే నానో యూరియా వాడాలని సూచించారు. వ్యవసాయాధికారి భారతి, ఐసీఆర్‌టీ శంకర్‌రెడ్డి, వేదవతి, గ్రామస్థులు పాల్గొన్నారు.

# సమస్యలు పరిష్కరించండి



**గుంతకల్లుటౌన, ( మనసులో మాట ) , సెప్టెంబర్ 24 :** పట్టణంలో తిష్ట వేసిన పలు సమస్యలను పరిష్కరించాలని సీపీఐ నాయకులు మున్సిపల్ కమిషనర్ నయీమ్ ఆహ్మద్‌కు మంగళవారం వినతి పత్రం అందజేశారు. వీధి కుక్కల బెడద తప్పించాలని, రద్దీ ప్రాంతాల్లో మొబైల్ టాయిలెట్స్ ఏర్పాటు చేయాలని, డ్రైనేజీలలో పూడిక తొలగించాలని, ప్రధాన రహదారిలో డివైడర్లను ఏర్పాటు చేయాలని కోరారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో సీపీఐ జిల్లా సమితి సభ్యుడు మహేష్, పట్టణ కార్యదర్శి గోపినాథ్, సహాయ కార్యదర్శి ఎస్ఎండీ గౌస్,నాయకులు దేవేంద్ర, ఈశర్వయ్య, నాగేంద్ర ఉన్నారు.

# సమతుల ఆహారం తీసుకోవాలి



**పుట్టపర్తి , ( మనసులో మాట ) , సెప్టెంబర్ 24 :**గర్భిణులు, బా లింతలు పోషకవిలువలతో కూడిన సమతుల ఆహారం తీసుకోవా లని సీడీపీఓ జయంతి, మునిసిపల్ కమిషనర్ క్రాంతి కుమార్ పేర్కొన్నారు. జిల్లాకేంద్రంలోని ప్రశాంతిగ్రాంలో మంగళవారం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో 'పోషణ పక్వాడా, భేటీ బచావో-భేటీ పఢావో' కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ము నిసిపల్ కమిషనర్ క్రాంతి కుమార్ మాట్లాడుతూ... జంక్‌ఫుడ్‌కు దూరంగా ఉండాలని సూచించారు. స్థానికంగా ప్రకృతి సిద్ధంగా లభించే ఆకుకూరలు, కూరగాయలు, ధాన్యాలు, చిరుధాన్యాలు తీసుకోవాలన్నారు. సీడీపీఓ మాట్లాడుతూ సమతుల ఆహారం శరీరానికి అవసరమైన పోషకాలు అందిస్తుందని సూచించారు. కార్యక్రమంలో మహిళా సంరక్షణ కార్యదర్శి తులసి, ఏఎనఎంలు, ఆంగనవాడీలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# పంచాయతీ పాలనలో పారదర్శకత అవసరం : డీడీఓ




**ధర్మవరం , ( మనసులో మాట ) , సెప్టెంబర్ 24 :** గ్రామపంచాయతీ పా లనలో పారదర్శకత, జవాబుదారీతనం అవసరమని డీడీఓ జనార్ధనరావు పేర్కొన్నారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయ సమావేశ మందిరంలో మం గళవారం సర్పంచలు, పంచాయితీ కార్యదర్శులకు పంచాయతీ అభివృద్ధి సూచిక 2.0వర్క్‌షాపు నిర్వహించారు. డీడీఓ హాజరై మాట్లాడారు. పంచాయితీల పనితీరును మెరుగుపరచడం, పారదర్శకత, సమగ్ర అభివృద్ధి సూచీలపై చర్చించారు. అనంతరం ఆయుర్వేద దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ సాయిమనోహర్, డిప్యూటీ ఎంపీడీఓ ఏలూరి వెంకటేష్, సర్పంచలు ఆనంద్‌రెడ్డి, ముత్యాలప్పనాయుడు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# విద్యుత సరఫరాలో నిత్యం అంతరాయం



**గాండ్లపెంట, ( మనసులో మాట ) , సెప్టెంబర్ 24 :** మండలకేంద్రంలో నిత్యం వి ద్యుత సరఫరాలో అంతరాయం ఏర్పడుతోందని, ఆ శాఖ అధికారు లు పట్టించుకోవడం లేదని ప్రజలు మండిపడుతున్నారు. గృహాలకు అంది స్తున్న విద్యుత సరఫరాలో నిత్యం అంతరాయం ఏర్పడు తోందని వాపోతు న్నారు. రాత్రింబవళ్లు పలుమార్లు విద్యుత పోతూ వస్తోందంటున్నారు. రాత్రి సమయంలో విద్యుత అంతరాయం ఏర్పడితే ఉక్కపోత, దోమలతో ఇబ్బందులు పడుతున్నా మని ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. ప్రధానంగా గాండ్లపెంట ప్రధాన రహదారిలో పచ్చని చెట్ల కొమ్మలు విద్యుత తీగలపై పడడంతోనే తరచూ విద్యుత సరఫరాలో అంతరాయం ఏర్పడుతోందని గ్రామస్థులు అంటున్నారు. మండలకేంద్రంలోని కదిరి-గాండ్లపెంట రహ దారిలోని విద్యుత తీగలకు పచ్చని కొమ్మలు తగులుతున్నాయంన్నారు. అధికారులు మాత్రం మండల కేంద్రంలోని సమస్యలు గుర్తిం చకపోవడం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. అధికారులు ఇలాంటి సమస్యపై దృష్టి సారించి, విద్యుత సరఫరాలో అంతరాయం అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు.




# ఎనిమిది గంటల పని విధానాన్ని కొనసాగించాలి : సిఐటియు డిమాండ్

**నంద్యాల , ( మనసులో మాట ) , సెప్టెంబర్ 24 :** అమెరికాలోని చికాగో నగరంలో లక్షలాది మంది కార్మికులు ప్రాణాలు కోల్పోయి పోరాడి సాధించుకున్న ఎనిమిది గంటల పది విధానాన్ని ప్రపంచమంతా అమలు చేస్తుంటే మన దేశంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం పెట్టుబడిదారులకు, కార్పొరేట్ సంస్థలకు కొమ్ముకాస్తూ కార్మికుల శ్రమను దోచుకునేందుకు 10 నుండి 13 గంటల పాటు పనిచేయాలని నిబంధన పెట్టడం సరైనది కాదని,మన రాష్ట్రంలోని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మరొక అడుగు ముందుకెళ్లి కేబినెట్లో నిర్ణయం చేయడం చాలా దుర్మార్గమని సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి కే ధనలక్ష్మి అన్నారు. ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి వద్ద సిఐటియు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది కార్యక్రమానికి సిఐటి పట్టణ అధ్యక్షులు అధ్యక్షత వహించగా ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాజు, జిల్లా అధ్యక్షులు ఏసురత్నం, సిఐటియు పట్టణ కార్యదర్శి మహమ్మద్ గౌస్,జిల్లా ఉపాధ్యక్షులు తోటమద్దులు వీరితోపాటు ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకురాళ్లు రమణకుమారి,నాగమణి, శివమ్మ,షమీమ్, నాయకులు జైలాన్, సుబ్బారావు లతోపాటు 100 మంది కార్మికులు పాల్గొనడం జరిగింది. అనంతరం సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కె. ధనలక్ష్మి మాట్లాడుతూ రాష్ట్రంలోని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మోడీ ప్రభుత్వానికి సాగిలపడి అధికారంలో ఉన్న బిజెపి రాష్ట్రాలే అమలు చేయని విధంగా మన రాష్ట్రంలో 13 గంటల పాటు పనిచేయాలని అటువంటి నిర్ణయాన్ని కేపినట్లు తీసుకురావడం చాలా దుర్మార్గమని మహిళలకు రక్షణ దేశంలోనే కరువైంది అటువంటి తరుణంలో మహిళలు కూడా రాత్రి వేళల్లో పనిచేయవచ్చు అనే నిబంధన తీసుకురావడం చాలా దుర్మార్గమని కార్మికులందరికీ కనీస వేతనాలు అమలు చేయకుండా చాకిరి చేయించుకోవడంలో పెట్టుబడిదారులకు కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా నిర్ణయాలను చేయడం .